**:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (06.10.2020)**

**01.** పల్లవి : కొండవేల నెత్తినట్టి గోవిందా నిన్నుఁ !
గొండించేరు యశోదకు గోవిందాఁ !! !! కొండవేల !!

**02.** చరణం : గొల్లెతలు మొక్కేరు గోవిందా నీ !
కొల్లల చీరలిమ్మని గోవిందా !
గొల్లువెన్న దొంగిలఁగ గోవిందా నిన్ను !
కొల్లువ నవ్వేరు వీరె గోవిందా !! !! కొండవేల !!

**03.** చరణం : గోవులఁ గాచేవేళ గోవిందా పిల్లఁ !
గోవిని వలచిరి గోవిందా !
గోవాళులై యమునలో గోవిందా నీకు !
కోవరమున్నారురా గోవిందా !! !! కొండవేల !!

**04.** చరణం : కొట్టేటి వుట్ల కింద గోవిందా నీతో !
గొట్టెవాటై పెనఁగేరు గోవిందా !
గుట్టుతో శ్రీ వేంకటాద్రి గోవిందా కూడి !
గొట్టానఁబెట్టేరు బత్తి గోవిందా !! !! కొండవేల !!

\- - -